RNI: TELTEL12349

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 99 పేజీలు : 6 సోమవారం 16 సెప్టెంబర్2024

Digital Edition

## ఏపీలో అత్యంతదుర్మార్గమైన పాలన

### వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి



**మన సాక్షి గొంతుక డెస్క్**

ఏపీలో చంద్రబాబు ప్రభుత్వం అత్యంతదుర్మార్గమైన పాలన నడుస్తుందని వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. పక్క రాష్ట్రాలు కొత్త మెడికల్ కాలేజీలు, ఎంబీబీఎస్ సీట్ల కోసం ప్రదక్షిణాలు చేస్తున్న పరిస్థితుల్లో మన రాష్ట్రానికి వచ్చిన సీట్లను తిప్పిపంపడం ఏ తరహా పరిపాలనకు నిదర్శనం చంద్రబాబు అని వైఎస్ జగన్ ప్రశ్నించారు. కూటమి అధికారంలోకి వస్తే మొత్తం సీట్లన్నీ ఫ్రీ అన్నారు. సీట్ల సంగతి దేవుడెరుగు.. ఇప్పుడు ఏకంగా కాలేజీలనే అమ్మేస్తున్నారు. ఇది ఏరుదాటాక తెప్పతగలేయడం కాదంటారా? మోసం చేయడమే మీ నైజమని మరోసారి బయటపడింది అని ఘాటు విమర్శలు చేశారు.వైఎస్ జగన్ ట్విట్టర్ వేదికగా చంద్రబాబు ప్రభుత్వానికి ఎనిమిది ప్రశ్నలు సంధించారు..1.రాష్ట్రానికి ఎంబీబీఎస్ సీట్లు వస్తుంటే సంతోషించాల్సింది పోయి, అవసరం లేదంటూ చంద్రబాబు గారి ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయడం చాలా దారుణం. ప్రజారోగ్య రంగాన్ని బలోపేతం చేసే బృహత్తర యజ్ఞానికి రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా తన చేతులతో తానే భంగం కలిగించడం అత్యంత హేయం, దుర్మార్గం. పక్క రాష్ట్రాలు కొత్త మెడికల్ కాలేజీలు, ఎంబీబీఎస్ సీట్లకోసం ప్రదక్షిణాలు చేస్తున్న పరిస్థితుల్లో మన రాష్ట్రానికి వచ్చిన సీట్లను తిప్పి పంపడం ఏ తరహా పరిపాలనకు నిదర్శనం చంద్రబాబు?2.నాణ్యమైన విద్య, వైద్యాన్ని ప్రజలకు ఒక హక్కుగా అందించడం అన్నది ప్రభుత్వాల ప్రాథమిక బాధ్యత. తమ పిల్లలకు మంచి విద్యను అందించడానికి, మంచి వైద్యం అందుకోవడానికి ఏ కుటుంబం కూడా ఆస్తులు అమ్ముకునే పరిస్థితి రాకూడదు. ఈ బాధ్యతల నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఏ రకంగా తప్పించుకుంటుంది చంద్రబాబు? అలా తప్పించుకుంటే, దాన్ని ప్రభుత్వం అని అంటారా?3. దీన్ని గుర్తించే వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చాం. ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో ఒక మెడికల్ కాలేజీ ఉండాలన్న లక్ష్యంతో రూ.8,480కోట్లతో 17 మెడికల్ కాలేజీల నిర్మాణాలను ప్రారంభించాం. దీనివల్ల ప్రభుత్వానికి ఏ రకంగా నష్టం వస్తుంది? 2023-24 సంవత్సరాల్లో 5 కాలేజీల్లో తరగతులు ప్రారంభం కావడం నిజం కాదంటారా? తద్వారా 750 ఎంబీబీఎస్ సీట్లు అదనంగా రాష్ట్రానికి రాలేదంటారా? చాలామంది పేద పిల్లలు సీట్లు సాధించి డాక్టర్ చదువులు చదవడం లేదా?4.నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం వెళ్తే ఈ ఏడాదిలోనే మరో 5 కాలేజీలు మదనపల్లె, పులివెందుల, ఆదోని, మార్కాపురం, పాడేరుల్లో మరో 750 సీట్లు అందుబాటులోకి వచ్చేవి. విద్యార్థులు డాక్టర్లయ్యే అవకాశం ఉండేది. ఇప్పుడు పాడేరు కాలేజీని 50 సీట్లకే పరిమితం చేయడం ఏంటి? పులివెందుల కాలేజీకి ఎన్ఎంసీ 50 సీట్లు మంజూరు చేస్తే, వద్దంటూ లేఖ రాయడం ఏంటి? మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరంచేసే స్కామ్లకు ఆలోచన చేయడం ఏంటి అన్నారు.

## ఇరిగేషన్ శాఖకు

## 500 కోట్లకు పైగా నష్టం

**మన సాక్షి గొంతుక డెస్క్**



కోదాడ నాగార్జున సాగర్ ఎడమ కాలువ గండిని వారం రోజుల్లో పూర్తి చేస్తామన్నారు ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. రాత్రి పగలు పనిచేసే గంటని పూడ్చే విధంగా కార్యాచరణ రూపొందించామని తెలిపారు.సూర్యాపేట జిల్లా కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాలలో ఉత్తమ్ పర్యటించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నడిగూడెం మండలం కాగితపు రామచంద్రాపురం 132 కిలోమీటర్ వద్ద ఎడమ కాలువకు గండి పడింది. దీంతో గండి పడిన ప్రాంతంలో జరుగుతున్న మరమ్మత్తు పనులను పరిశీలించారు.అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, గండి పూడ్చివేతకు రాష్ట్ర ప్రభుత్వం 2.10 కోట్ల రూపాయలు ఇప్పటికే మంజూరు చేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 10000 కోట్ల నష్టం జరిగినట్లు అంచనా వేశామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇరిగేషన్ శాఖకు 500 కోట్లకు పైగా నష్టం వాటిల్లిందన్నారు..యుద్ధ ప్రాతిపదికన కాలువలు చెరువులు పంప్ హౌస్ లను మరమ్మత్తులు చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది రైతులకు నష్టం జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.వరద నష్టాన్ని కేంద్రానికి నివేదిక అందించామన్నారు. కేంద్ర సహాయం కోసం వేచి చూడకుండా.. యుద్ధ ప్రాతిపదికను పనులు పూర్తి చేస్తామని వెల్లడించారు. కేంద్ర సాయం సానుకూలంగా ఉంటుందని ఆశిస్తున్నామని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.మరోవైపు ఎడమ కాల్వ వెంబడి చాలా చోట్ల కాల్వ లైనింగ్, కట్టలు కోతకు గురికావడంతో వరద ముప్పు పొంచి ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

## వైఎస్సార్సీపీలో శ్యామలకు కీలక పదవి..

**మన సాక్షి గొంతుక డెస్క్**



స్టార్ యాంకర్ శ్యామల గురించి తెలుగు రాష్ట్రాల ప్రజలకు ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. పలు టీవీషోలకు యాంకర్ గా వ్యవహరించిన ఆమె సినిమాల్లోనూ మెరిశారు. అలాగే ప్రముఖ రియాలిటీ షో బిగ్ బాస్ లోనూ మెరిశారు. టీవీషోలు, సినిమాల సంగతి పక్కన పెడితే ఆమె రాజకీయాల్లోనూ యాక్టివ్ గా మారింది. శ్యామల, ఆమె భర్త నరసింహారెడ్డి 019 ఎన్నికలకు ముందు వైఎస్ జగన్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు.స్టార్ యాంకర్ శ్యామల గురించి తెలుగు రాష్ట్రాల ప్రజలకు ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. పలు టీవీషోలకు యాంకర్ గా వ్యవహరించిన ఆమె సినిమాల్లోనూ మెరిశారు. అలాగే ప్రముఖ రియాలిటీ షో బిగ్ బాస్ లోనూ మెరిశారు. టీవీషోలు, సినిమాల సంగతి పక్కన పెడితే ఆమె రాజకీయాల్లోనూ యాక్టివ్ గా మారింది శ్యామల, ఆమె భర్త నరసింహారెడ్డి 2019 ఎన్నికలకు ముందు వైఎస్ జగన్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఇక కొన్ని నెలల క్రితం జరిగిన ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లోనూ వైసీపీ తరఫున చురుగ్గా ప్రచారం నిర్వహించింది శ్యామల. ముఖ్యంగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ బరిలో నిలిచిన పిఠాపురంలో వైసీపీ అభ్యర్థి గీతకు మద్దతుగా ప్రచారంలో పాల్గొంది. ఈ సందర్భంగా చంద్రబాబు, పవన్ ల పై సెటైర్లు వేసి వార్తల్లో నిలిచింది శ్యామల. ఈ కారణంగానే ఎన్నికల తర్వాత సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ట్రోలింగ్ ను ఎదుర్కొంది.ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం అనంతరం వైఎస్సార్ సీపీలో సంస్థాగత మార్పులు చేస్తున్నారు జగన్. ఇందులో భాగంగానే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధులుగా నలుగురికి అవకాశం ఇచ్చారు. ఇందులో యాంకర్ శ్యామల కూడా ఉంది. ఆమెను వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించినట్లుగా ఆ పార్టీ కేంద్ర కార్యాలయం తాజాగా ఒక ప్రకటనను విడుదల చేసి యాంకర్ శ్యామలతో పాటు మాజీ మంత్రి ఆర్కే రోజు, భూమన కరుణాకర్ రెడ్డి, జూపూడి ప్రభాకర రావులను కూడా రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమిస్తూ జగన్ నిర్ణయం తీసుకున్నారు. కాగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారి ప్రతినిధిగా తనను నియమించడంపై హర్షం వ్యక్తం చేసింది యాంకర్ శ్యామల. ఇందుకు గానూ పార్టీ అధినేత వైఎస్ జగన్కు ధన్యవాదాలు తెలిపింది. అలాగే వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపింది.

## ఖైరతాబాద్ మహాగణపతి

## దర్శనానికి పోటెత్తిన భక్తులు..




**మన సాక్షి గొంతుక డెస్క్**

ఖైరతాబాద్ మహాగణపతిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. వరుస సెలవుల నేపథ్యంలో భారీగా భక్తులు పోటెత్తారు. శనివారం కంటే ఆదివారం భక్తుల రద్దీ మరింత పెరిగింది. దీంతో ఖైరతాబాద్ మెట్రో స్టేషన్ తదితర ప్రాంతాలు కిక్కిరిసి పోయి కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు చేపట్టారు. భక్తులు త్వరగా వినాయకుడిని దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేశారు. సోమవారం భక్తుల దర్శనాలకు అనుమతులు నిలిపివేసి నిమజ్జనానికి నిర్వాహకులు ఏర్పాట్లు చేయనున్నారు.గణేశ్ నిమజ్జనం దృష్ట్యా మెట్రోరైలు ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఈ నెల 17న అర్ధరాత్రి 2 గంటల వరకు మెట్రో రైళ్లు నడుస్తాయని హైదరాబాద్ మెట్రోరైల్ సంస్థ వెల్లడించింది. చివరి స్టేషన్లో నుంచి రాత్రి ఒంటిగంటకు చివరి రైలు బయలుదేరుతుందని పేర్కొంది. నిమజ్జనం ముగిసే వరకు అవసరాన్ని బట్ట అదనపు రైళ్లు నడుపుతామని తెలిపింది. మరో వైపు ఆదివారం ఖైరతాబాద్ గణపతి దర్శనానికి భక్తులు పోటెత్తడంతో మెట్రో స్టేషన్లు కిటకిటలాడుతున్నాయి. నిన్న ఒక్క రోజే ఖైరతాబాద్ మెట్రో స్టేషన్ న్ను 94వేల మంది ప్రయాణికులు వినియోగించుకున్నారు.

## కేటీఆర్ వ్యాఖ్యలపై శ్రీధర్ బాబు ఘాటుగా కౌంటర్


**మన సాక్షి గొంతుక డెస్క్**



కేటీఆర్ ఎక్స్ లో చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. ఎవరు తెలివితేటలు చూపిస్తున్నారో ప్రత్యక్షంగా కనబడుతుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తాను బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అని వ్యాఖ్యానించారని క్లారిటీ ఇచ్చారు. మీకు సంబంధించిన అంశాల విషయంలో మీరు తలదూర్చినట్టు మేము తలదూర్చం కౌంటర్ ఇచ్చారు. మీ పార్టీ అంతర్గత సమస్యల్ని మీరు పరిష్కరించుకోవాలని సూచించారు. మా పార్టీపై నెపం వేయడాన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఎవరు తెలివిగలవారో ప్రజలే చెప్తారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఇక్కడ ప్రజలందరూ తెలంగాణ ప్రజలే, వారందరినీ గౌరవిస్తామన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ని అంతర్జాతీయ స్థాయిలో పెద్ద ఎత్తున ముందుకు తీసుకెళ్తామన్నారు. రాజకీయాలకు అతీతంగా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ నీ మరింత పెంచడానికి అందరూపాలుపంచుకోవాలన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ని కొన్ని ప్రతిపక్షాలు దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. ఎవరు ఏం చేసినా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ని కాపాడుతామని శ్రీధర్ బాబు అన్నారు.

## దిల్లీ రాజకీయాల్లో కీలక పరిణామం...

**మన సాక్షి గొంతుక డెస్క్**



దిల్లీ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆప్ అధినేత, ముఖ్యమంత్రి అరవింద్ కేజీవాల్ మరో రెండు రోజుల్లో సీఎం పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించారు. ఎన్నికలు జరిగేంత వరకు వేరొకరు సీఎంగా బాధ్యతలు చేపడతారని, ప్రజా కోర్టులో గెలిచిన తర్వాతే మళ్లీ సీఎం పీఠంపై కూర్చుంటానని ఆయన ప్రతినబూనారు. కేజీవాల్ ఈ నిర్ణయం తీసుకోవడం వెనక కారణమేంటి? దిల్లీ రాజకీయాలపై దీని ప్రభావం ఉంటుందా? కేజీవాల్ వ్యూహాలు ఫలిస్తాయా?ఇప్పుడు యావత్ భారతదేశం దృష్టి దిల్లీ రాజకీయాల పడింది. మద్యం విధానం కేసులో అరెస్టయి, బెయిల్పై విడుదలైన కేజీవాల్.. బయటకు వచ్చిన రెండు రోజుల్లోనే రాజీనామా చేయబోతున్నట్లు ప్రకటించారు. దీని వెనక పెద్ద వ్యూహమే ఉంది.

# బ్రదర్స్ యూత్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం

మన సాక్షి గొంతుక ప్రతినిధి /మల్యాల



జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో బ్రదర్స్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం రోజు అన్నప్రాసద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వివిధ సంఘల సభ్యులు, మహిళలు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, బ్రదర్స్ యూత్ అధ్యక్షులు విష్ణు వర్ధన్,సభ్యులు విరాట్, రాఘవేంద్ర, యుగేందర్, శేఖర్, సృజన్ మరియు,గ్రామంలోని పలు యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టులో అన్న ప్రసాద కార్యక్రమం



మన సాక్షి గొంతుక /మల్యాల

మల్యాల మండలం కొండగట్టు లో గణపతి నవరాత్రులలో భాగంగా దిగువ కొండగట్టు శ్రీ అభయాంజనేయ ఆలయ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయ స్వామి ని దర్శనం చేసుకున్న భక్తులు, వ్యాపారులు ,తదితరులు పాల్గొన్నారు.

# నిమ్మారెడ్డి నర్మద రెడ్డికి ఘనంగా నివాళులర్పించిన

తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఆత్మకూరు మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు



సెప్టెంబర్15 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)మండల పరిధిలోని పల్లెర్ల గ్రామానికి చెందిన ఎన్ వి ఆర్ నేటి సామాన్యుడు దిన పత్రిక చైర్మన్ నిమ్మరెడ్డి వెంకట్ రెడ్డి సతీమణి ఎన్ వి ఆర్ నేటి సామాన్యుడు దిన పత్రిక డైరెక్టర్ స్వర్గీయ నిమ్మరెడ్డి నర్మద రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ కార్యాలయంలో నిమ్మరెడ్డి నర్మద రెడ్డి చిత్ర పటానికి జర్నలిస్టులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు,ఈ సందర్భంగా తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు మాట్లాడుతూ నిమ్మరెడ్డి నర్మద రెడ్డి ఇంత చిన్న వయసులో అకాల మరణం చెందడం చాలా బాధాకరమని అన్నారు,తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు,ఎన్ వి ఆర్ నేటి సామాన్యుడు న్యూస్ కరస్పాండెంట్ గుర్రం మల్లేష్ మాట్లాడుతూ నిమ్మరెడ్డి నర్మద రెడ్డి కుటుంబంతో నా అనుబంధం రక్త సంబంధం లాంటిది అని నిమ్మరెడ్డి నర్మద రెడ్డి అకాల మరణం అటు కుటుంబ సభ్యులకు ఎన్ వి ఆర్ నేటి సామాన్యుడు దిన పత్రిక కి పెద్ద దిక్కు కోల్పోయామని వారు ఎక్కడ ఉన్న వారి ఆశీస్సులు ఎన్ వి ఆర్ నేటి సామాన్యుడు దిన పత్రికకు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు,అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు టవల్స్ మరియు తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులకు,సుశ్రుత గ్రామీణ వైద్య సోదరులకు టవల్స్ పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో టీ జే యూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు,టీ జే యూ మండల ఉపాధ్యక్షులు షేక్ అజీజ్,టీ జే యూ మండల కార్యదర్శి పొన్నగాని సతీష్ గౌడ్,టీ జే యూ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దంతూరి సుమలత గౌడ్,టీ జే యూ జిల్లా ఉపాధ్యక్షులు,ఎన్ వి ఆర్ నేటి సామాన్యుడు న్యూస్ కరస్పాండెంట్ తెలంగాణ ఇంచార్జ్ గుర్రం మల్లేష్,ఎన్ వి ఆర్ నేటి సామాన్యుడు తెలంగాణ బ్యూరో చీఫ్ నజీర్ ఖాన్,ఎన్ వి ఆర్ నేటి సామాన్యుడు తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ పోచం కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమానికి హాజరైన ఇమ్మానియేల్ . పోరెడ్డి మల్లారెడ్డి

మన సాక్షి గొంతుక లింగాల గణపురం న్యూస్
సెప్టెంబర్ 15





జనగామ జిల్లా లింగాల గణపురం మండలం నవాబ్ పేట గ్రామంలో మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్టేషన్ గణపురం నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిరా తనయుడు ఇమ్మానియేల్ రాజు మరియు స్థానికనేత కాంటెస్ట్ జెడ్పిటిసి పోరెడ్డి మల్లారెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి బూడిద సదానందం గౌడ్ ,యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి , ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నర్సింగ రమేష్ , కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు చీటకొారు సంపత్ గారు, బీసీ సెల్ మండల అధ్యక్షులు బండ రమేష్ , మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు అబ్బాస్ , కుందారం మాజీ ఎంపిటిసి రజిత ఉపేందర్ గౌడ్ , గ్రామస్తులు తదితరుల పాల్గొన్నారు

తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మెంబర్ గా నియమితులై మొదటిసారి సొంత గడ్డ జనగామ విచ్చేసిన బాలలక్ష్మి అక్కకి పెంబర్తి స్వాగత తోరణం దగ్గర ఘనంగా స్వాగతం పలికి శాలువా తో సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో పెంబర్తి నాయకులు బాల్దే మహేందర్,కుమార్,మంగ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:



# సీతారాం ఏచూరి మరణం

# దేశానికి తీరని నష్టం



**మన సాక్షి గొంతుక, సెప్టెంబర్ 15. (చెన్నూర్)**

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐ (ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి కాదు. యావత్ దేశ రాజకీయాలకు తీరని లోటని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని చార్వాక ట్రస్ట్ హాల్లో సీతారాం ఏచూరి సంతాప సభలో పాల్గొని మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి విద్యార్థి ఉద్యమంలో తనదైన శైలిలో జేఎన్యు విశ్వవిద్యాలయంలో మూడుసార్లు అధ్యక్షులుగా గెలుపొందారు. వైస్ ఛాన్సలర్ గా ఉన్న ఇందిరాగాంధీ రాజీనామా చేయాలని తన ఇంటికి విద్యార్థులతో కలిసి ర్యాలీగా వెళ్లి ఐరన్ లేడీగా పేరు ఉన్న ఇందిరాగాంధీని తమ ముందే రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన నాయకులు సీతారాం ఏచూరి అన్నారు. యూపీఏ వన్ మొదటి ప్రభుత్వంలో కామన్ మినిమం ప్రోగ్రాం రూపొందించడంలో కీలకపాత్ర వహించారని అన్నారు. విదేశీ కమ్యూనిస్టులతో అభినవ సంబంధాలు కొనసాగించాలని పార్లమెంటు సభ్యుడుగా పది సంవత్సరాలు సేవలందించాలని తెలిపారు. సిద్ధాంత విభేదాలు మరిచి పార్టీలకు అతీతంగా అన్ని పార్టీలతో ప్రశంసలు అందుకున్నారు. బ్రతికుండగానే దేశానికి సేవ సేవ చేయడం కాదు మరణించిన కూడా తన బాడీని మెడికల్ కళాశాలకు అప్పగించి అందరికీ ఆదర్శంగా నిలిచిన గొప్ప కమ్యూనిస్టు ఆదర్శ నాయకుడు సీతారాం ఏచూరి అని వారు అన్నారు. జోహార్ కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయాలను సాధిస్తాం. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సంఖ్య రవి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి ప్రకాష్, సిపిఎం పార్టీ నాయకులు ప్రేమ్ కుమార్, మహేష్, మోహన్, నరసింహారావు, హనుమంత రెడ్డి, గంగాధర, చారి కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాలి





మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి
వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖః సంతోషాలతో ఉండాలి
కార్పొరేటర్, బీఎంసీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్
మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

రంగా రెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్ పేట్ కార్పొరేషన్ ఎమ్మెల్యే మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డితో కలసిన కార్పొరేటర్ బీఎంసీ ఫోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్, పాల్గొన్నారు సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాలి అని వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖః సంతోషాలతో ఉండాలి,ఎమ్మెల్యే మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి, అన్నారు.

కార్పొరేటర్, బీఎంసీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్,బడంగ్ పేట్ 28వ డివిజన్ లో పలు వినాయక మండపల్లో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పలు వినాయక మండపల్లో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్న కార్పొరేటర్, బీఎంసీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్. శ్రీ మారుతి నగర్ కాలనీ, శ్రీ నిలయం కాలనీ, వసంత విహార్ ఫేస్-2 కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన, పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్పొరేటర్ వారికీ శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్, బీఎంసీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్,మాట్లాడుతూ..గణేష్ ఉత్సవాలు భక్తి భావాన్ని పెంపొందిస్తాయన్నారు.గణేష్ నవరాకార్పొరేటర్, బీఎంసీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్ నవరాత్రి మహోత్సవాలు అంగ రంగ వైభవంగాజరుగుతున్నాయని,వినాయక మండపాల వద్ద ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటున్నదని, పూజలు,అన్నదాన కార్యక్రమాలతో మండపాలు కళకళలాడుతున్నాయని అన్నారు. ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరూ చల్లగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండేటట్లు దీవించాలని కోరుకున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీలా అధ్యక్షులు,అసోసియేషన్ సభ్యులు, కర్ణకోట నరేష్, చాక నాగభూషణ్, అమడపురం రాజు గౌడ్, ఎన్. శ్రీనివాస్, గోపాల్ రెడ్డి, ఎస్. శ్రీనివాస్ రెడ్డి, శివ, కిట్టు, చారి, బాలకృష్ణ, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్, మర్కట్ లాల్, వినోద్, సురేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# మిత్రుడు కుటుంబానికి చేయూత....!

మన సాక్షి గొంతుక / వేములవాడ



తమతో కలిసి ఒమాన్ దేశంలో మస్కట్ బర్క బల్దియలో పనిచేసిన మిత్రుడు చనిపోగ తోటివారు మానవత్వం చాటుకున్నారు. అతని కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ మండలంలోని శాత్రాజ్ పల్లె గ్రామానికి చెందిన తడుక.రాజేష్. ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది.రాజేష్ తో కలిసి మస్కట్ బర్క బల్దియలో కలిసి పనిచేసిన తోటి కార్మికులు మరియు సవ్వాది క్యాంపు, రుస్తాక్ క్యాంపు, ఇండియాలో అందుబాటులో ఉన్న కొందరు మిత్రులు అంతా కలిసి తలో కొంత పోగెసి రూ,,95,000/- రాజేష్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు

# ఘనంగా కుంకుమార్చన కార్యక్రమం



## కొన్నే గ్రామం శివాలయంలోని వినాయక మండపం వద్ద భక్తి శ్రద్ధలతో మహిళల పూజలు

మన సాక్షి గొంతుక /బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, కొన్నే గ్రామంలోని శివాలయంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నారు. అనంతరం రెడ్డి సంఘ ఆధ్వర్యంలో ఘనంగా నిమర్జన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

# గణేష్ నిమజ్జనంలో తప్పనిసరి జాగ్రత్తలు పాటించవలె

## లింగాల గణపురం ఎస్ఐ శ్రావణ్ కుమార్

మన సాక్షి గొంతుక లింగాల గణపురం న్యూస్ సెప్టెంబర్ 15..




లింగాల గణపురం గ్రామ మండల ప్రజలకు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు లింగాల గణపురం ఎస్ఐ శ్రావణ్ కుమార్ పోలీసు వారి నుంచి ముఖ్య గమనిక, గణేష్ నిమజ్జనం దృశ్య శోభాయాత్ర నిర్వహించువారు ఈ క్రింది సూచనలు తప్పనిసరిగా పాటించాలి లేనిచో వారిపై చట్ట ప్రకారం చర్య తీసుకోగలములిశోభా యాత్రలో డిజె సౌండ్ బాక్స్ లను ఉపయోగించరాదు. ఇలా ఉపయోగించిన సౌండ్ బాక్సులను సీజ్ చేయడమే కాకుండా వారిపై చట్ట ప్రకారం చర్య తీసుకోబడును శోభ యాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీ వారు మరియు కమిటీ సభ్యులు బాధ్యత వహించవలెను .విద్యుత్ తీగలను మరియు వచ్చే పోయే వాహనాలను గమనించుకుంటూ యాత్రను నిర్వహించవలెను,. శోభా యాత్రలో అశ్లీల నృత్యాలు గానీ మతవిద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలను గాని అట్టి పాటల్ని గాని ప్రదర్శించరాదు .శోభా యాత్రలో బాణాసంచా కాల్చుట పూర్తిగా నిషేధము, ఇట్టి విషయాన్ని ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాము నిమర్జన సమయంలో నీటి వద్ద తగు జాగ్రత్తలు పాటించవలెను మరియు నీటి వద్దకు చిన్న పిల్లలను రానీయకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ నిమర్జన కార్యక్రమం చేయవలెను

# మల్లికార్జున యూత్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బండ సిద్ధి లింగం



బండ సిద్దిలింగం



మంగ శ్రీకాంత్

మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:

మండలంలోని పెంబర్తి గ్రామంలో శ్రీ మల్లికార్జున యూత్ అసోసియేషన్ యొక్క నూతన అధ్యక్షుడిగా బండ సిద్ధి లింగం ను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా మంగ శ్రీకాంత్ కోశాధికారిగా చంద్రమౌళి లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన యూత్ అధ్యక్షుడు మాట్లాడుతూ మల్లికార్జున యూత్ అసోసియేషన్ సభ్యుల సహకారంతో మరింత ముందుకు వెళ్తూ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. యూత్ ముఖ్య సలహాదారులుగా మంగ సతీశ్,యాకస్వామి లను నియమించడం జరిగింది.

# ఆర్థిక సహాయం అందచేసిన బోయిని కొండ స్వామి

మన సాక్షి గొంతుక/ బచ్చన్నపేట మండలం



జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలం,సాల్వపూర్ గ్రామంలో నడిగొట్టు శంకరయ్య ఇటీవల అనారోగ్యము తో మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న బోయిని కొండ స్వామి స్పందించి తనవంతు 3000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అడగకుండానే ఇంటికి వచ్చి ఆర్థిక సాయం అందించిన బోయిని కొండ స్వామి కి ఆ కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు